ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.03.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో 10వ రైసినా డైలాగ్ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో చర్చలు జరుపుతారు.

3. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం ప్రత్యేక యాప్‌ను ప్రారంభిస్తారు.

4. 2025 కబడ్డీ ప్రపంచ కప్ ఈ సాయంత్రం ఇంగ్లాండ్‌లో ప్రారంభం కానుంది. భారత పురుషుల జట్టు ఇటలీతో తొలి మ్యాచ్ ఆడుతుంది.

**PM RAISINA DIALOGUE**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈరోజు న్యూఢిల్లీలో 10వ రైసినా డైలాగ్ సమావేశాన్ని ప్రారంభిస్తారు. న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ప్రారంభ సమావేశంలో కీలక ప్రసంగం చేస్తారు. మూడు రోజుల రైసినా డైలాగ్ ఈరోజు నుండి ఈనెల 19 వరకు జరుగుతాయి. ఈ సంవత్సరం ఈ చర్చలు "కాలచక్ర - ప్రజలు , శాంతి, భూగోళం" అనే ఇతివృత్తంతో జరుగుతాయి. ఈ కార్యక్రమంలో , ప్రపంచంలోని నిర్ణయాధికారులు , మేధావులు ఆరు

ముఖ్యాంశాలపై వివిధ ఫార్మాట్లలో సంభాషణలు జరుపుతారు. 10వ రైసినా డైలాగ్‌లో దాదాపు 125 దేశాల ప్రతినిధులు పాల్గొంటారు. మంత్రులు , మాజీ దేశాధినేతలు , ప్రభుత్వాధినేతలు, సైనిక కమాండర్లు , వాణిజ్య వేత్తలు , టెక్నాలజీ నాయకులు , విద్యావేత్తలు, జర్నలిస్టులు, వ్యూహాత్మక వ్యవహారాల దిగ్గజాలు, ప్రముఖ మేధో నిపుణులు, యువత పాల్గొంటారు.

NSD

**NEW ZEALAND PM VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో చర్చలు జరుపుతారు. భారత్-న్యూజిలాండ్ సంబంధాలలోని వివిధ అంశాలపై వారు దృష్టి సారిస్తారు. లక్సన్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా కలుసుకుంటారు. ఐదు రోజుల భారత పర్యటన కోసం నిన్న న్యూఢిల్లీ చేరుకున్న ప్రధానమంత్రి లక్సన్ ముంబైని కూడా సందర్శిస్తారు, అక్కడ ఆయన వాణిజ్య ప్రముఖులతో సంభాషిస్తారు. లక్సన్ పర్యటన రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాన్ని బలోపేతం చేసుకోవడానికి , అన్ని రంగాలలో సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి , ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడానికి దోహదపడుతుంది. ఆయన వెంట మంత్రులు , సీనియర్ అధికారులు , వ్యాపారాలు, మీడియా , భారత ప్రవాస సమాజ సభ్యులతో సహా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఉంది.

NSD

**NIRMALA-PMIS**

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకం (PMIS) ప్రత్యేక యాప్‌ను ప్రారంభించనున్నారు. ఈ పథకంలో భాగంగా ఈనెల 31 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ఈ రెండవ రౌండ్ పథకంలో సులభంగా నమోదు చేసుకోవడాన్ని పెంచడం ఈ యాప్ లక్ష్యంగా ఉంది. అనేక మంది దరఖాస్తుదారులకు ఎదురవుతున్న పరిమిత కంప్యూటర్ యాక్సెస్ సవాలును పరిష్కరించడానికి ఈ యాప్ ప్రయత్నిస్తుంది. PMIS కోసం ప్రత్యేకంగా

ఒక సౌలభ్య కేంద్రాన్ని కోల్‌కతాలో ఏర్పాటు చేస్తారు. ఈ కేంద్రం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత పరిశ్రమల సమాఖ్య (CII) సంయుక్తంగా నిర్వహిస్తాయి.

NSD

**DOVAL-GABBARD**

భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నిన్న న్యూఢిల్లీలో అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్ తో సమావేశం నిర్వహించారు. ఇరువురు నాయకులు ఇండో-అమెరికా సంబంధాలలోని అనేక అంశాలపై చర్చలు జరిపారని సంబంధిత వర్గాలు తెలిపాయి. తులసి గబ్బార్డ్ పలు దేశాల పర్యటనలో భాగంగా భారత్ ను సందర్శించారు. ఈరోజు రైసినా డైలాగ్‌లో ప్రసంగించడంతో గబ్బార్డ్ ఆసియా పర్యటన ముగుస్తుంది. ఈ సమావేశంలో పాల్గొనాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గబ్బార్డ్ ను ఆహ్వానించారు.

NSD

**ASEAN GAMING SUMMIT**

మూడు రోజుల ASEAN గేమింగ్ శిఖరాగ్ర సదస్సు ఈరోజు ఫిలిప్పీన్స్‌లోని మనీలాలోని షాంగ్రి-లా ది ఫోర్ట్‌లో ప్రారంభం అవుతుంది. ఎల్లుండి వరకు జరిగే అంతర్జాతీయ గేమింగ్ సమావేశంలో ఫిలిప్పీన్స్, భారతదేశం, ఆస్ట్రేలియా, మలేషియా, జర్మనీ, UK, రష్యా, జపాన్, సింగపూర్ తదితర దేశాలతో సహా ఆసియా దేశాల నుంచి దాదాపు వెయ్యి 6 వందల మంది పాల్గొంటారు.

NSD

**TRUMP-TRAVEL RESTRICTIONS**

అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం పాకిస్తాన్ , ఆఫ్ఘనిస్తాన్ , రష్యాతో సహా 43 దేశాల పౌరులపై కొత్త ప్రయాణ నిషేధాజ్ఞలు విధించే యోచన చేస్తోంది. ప్రయాణాన్ని పరిమితం చేయడానికి దేశాలను ఎరుపు , నారింజ, పసుపు అనే మూడు గ్రూపులుగా వర్గీకరించాలని ముసాయిదా జాబితా ప్రతిపాదించింది. రెడ్ లిస్ట్ లోని దేశాలను పూర్తిగా అమెరికాలోకి

ప్రవేశించకుండా నిషేధించనున్నారు. కాగా, పరిమిత ఆంక్షలతో అమెరికాకు ప్రయాణించే 10 దేశాలలో పాకిస్తాన్, రష్యా "ఆరెంజ్ లిస్ట్"లో ఉన్నాయి. ఆరెంజ్ లిస్ట్"లోని ఇతర దేశాలలో మయన్మార్, బెలారస్, హైతీ, లావోస్, ఎరిట్రియా, సియెర్రా లియోన్ , దక్షిణ సూడాన్ , తుర్క్మెనిస్తాన్ ఉన్నాయి. పూర్తిగా నిషేధించిన రెడ్ లిస్ట్ లో ఆఫ్ఘనిస్తాన్ , భూటాన్ తో సహా 10 దేశాలు ఉన్నాయి. ఈ దేశాల పౌరులు పూర్తి వీసా సస్పెన్షన్‌ను ఎదుర్కోవలసి ఉంటుంది. రెడ్ లిస్ట్ లోని ఇతర దేశాలు క్యూబా, ఇరాన్, లిబియా, ఉత్తర కొరియా, సోమాలియా, సూడాన్, సిరియా, వెనిజులా, యెమెన్. కాగా , ఈ ప్రతిపాదనలో 22 దేశాల పసుపు రంగు జాబితా ముసాయిదా కూడా ఉంది. ఈ దేశాలు తమ ప్రయాణ లోపాలను సరిచేసుకోవడానికి 60 రోజుల సమయం ఇచ్చింది. ఆ జాబితాలో అంగోలా , ఆంటిగ్వా, బార్బుడా, బెనిన్, బుర్కినా ఫాసో, కంబోడియా, కామెరూన్, కేప్ వెర్డే, చాడ్, కాంగో రిపబ్లిక్, కాంగో డెమొక్రాటిక్ రిపబ్లిక్ , డొమినికా, ఈక్వటోరియల్ గినియా , గాంబియా, లైబీరియా, మలావి, మాలి, మౌరిటానియా, సెయింట్ కిట్స్ , నెవిస్, సెయింట్ లూసియా , సావో టోమ్ , ప్రిన్సిపీ, వనువాటు, జింబాబ్వే దేశాలు ఉన్నాయి.

NSD

**REV. KABADDI WORLD CUP**

2025 కబడ్డీ ప్రపంచ కప్ ఈ సాయంత్రం ఇంగ్లాండ్‌లో ప్రారంభం కానుంది. భారత పురుషుల జట్టు ఇటలీతో వోల్వర్‌హాంప్టన్‌లో తొలి మ్యాచ్ ఆడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమాన ప్రకారం సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఏడు రోజుల పాటు 60 మ్యాచ్‌లతో ఈ పోటీలు యునైటెడ్ కింగ్‌డమ్‌లోని వెస్ట్ మిడ్‌ల్యాండ్స్ ప్రాంతంలోని బర్మింగ్‌హామ్ , కోవెంట్రీ, వాల్సాల్ , వోల్వర్‌హాంప్టన్‌లలో జరుగుతాయి. ఈ పోటీలను 10 జట్లను A, B అనే రెండు సమాన గ్రూపులుగా విభజించి నిర్వహిస్తారు. మన దేశం ఇటలీ , స్కాట్లాండ్, వేల్స్, చైనాతో కలిసి గ్రూప్ Bలో పోటీపడుతుంది. మరోవైపు, మహిళల పోటీలు D , E అనే రెండు గ్రూపులతో ఆరు జట్ల మధ్య జరుగుతాయి. గ్రూప్ Dలో భారత్, వేల్స్, పోలాండ్‌తో పాటు పోటీపడుతుంది.

NSD

**TG Intermediate Exams Set No:**

తెలంగాణ ఇంటర్మీడియేట్ పరీక్షల్లో భాగంగా ఈ ఉదయం జరగాల్సిన మొదటి సంవత్సరం ఫిజిక్స్, పేపర్ - I, ఎకనామిక్స్ పేపర్- I పరీక్షల కోసం సెట్ నంబరు - C ప్రశ్నాపత్రాన్ని అధికారులు ఎంపిక చేశారు.

**SC-RG KAR**

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని కోల్‌కతా R.G. కర్ మెడికల్ కాలేజ్ , హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య కేసును సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈరోజు సుమోటోగా తీసుకున్న కేసును తిరిగి విచారించనుంది. గత విచారణలో , CJI ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ఈ అత్యాచారం , హత్య కేసుకు వ్యతిరేకంగా నిరసనలలో పాల్గొన్న వైద్యులు, వైద్య నిపుణులను శిక్షించవద్దని దేశ వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులు , వైద్య కళాశాలలను ఆదేశించింది. కాగా , సుప్రీంకోర్టు విజ్ఞప్తి మేరకు వారు విధులకు తిరిగి హాజరైన సంగతి తెలిసిందే.

NSD

**IMD**

అరుణాచల్ ప్రదేశ్‌లోని మారుమూల ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ( IMD) సూచించింది. అస్సాం , మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం ఈరోజు ఉరుములు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. రాబోయే 3 నుండి 4 రోజుల్లో వాయువ్య భారతంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 4 డిగ్రీల సెల్సియస్ వరకు క్రమంగా పెరుగుతాయని ఆ శాఖ పేర్కొంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత 17 డిగ్రీల సెల్సియస్ గా ఉండే అవకాశం ఉంది. కోస్తా గుజరాత్ , కోస్తా ఆంధ్రప్రదేశ్, యమన్, ఉత్తర కర్ణాటక, పశ్చిమ

బెంగాల్‌లోని ఏకాంత ప్రదేశాలలో వేడి , తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

NSD

SHUKLA::ANJALI MP-I 17.03.2025

**PM RAISINA DIALOGUE**

Prime Minister Narendra Modi will inaugurate the 10th edition of Raisina Dialogue 2025 in New Delhi today. Prime Minister of New Zealand, Christopher Luxon, will join the inaugural session as the Chief Guest, and deliver the keynote address. The three day Raisina Dialogue will be held from today till 19th March. The theme this year is "Kālachakra - People, Peace and Planet". During the event, decision makers and thought leaders of the world will engage each other across conversations in various formats, over six thematic pillars. These include Politics Interrupted: Shifting Sands and Rising Tides; Resolving the Green Trilemma: Who, Where, and How, and Digital Planet: Agents, Agencies and Absences. More from Our Correspondent:

V/C-SUPARNA/ANAND (ENG IN GNR MAIL HIN IN DUBBING)

The 10th Raisina Dialogue will witness participation of representatives from about 125 countries. The participants include Ministers, former Heads of State and Heads of Government, Military Commanders, Captains of Industry, Technology Leaders, Academics, Journalists, Scholars on Strategic Affairs, Experts from leading Think Tanks, and Youth. Over 3500 participants will be joining the Dialogue in-person, and the proceedings will be viewed by millions across the world on various digital platforms. The Raisina Dialogue is India's premier conference on geopolitics and geoeconomics committed to addressing the most challenging issues facing the global community. Every year, leaders in politics, business, media, and civil society converge in New Delhi to discuss the state of the world and explore opportunities for cooperation on a wide range of contemporary matters. WITH Anand Kumar, Suparna Saikia, Akashvani News, New Delhi

CB/Anand/Suparna/0338

SHUKLA MP-II 17.03.2025

**ASEAN GAMING SUMMIT**

The three-day ASEAN Gaming Summit is set to begin at the Shangri-La the Fort in Manila, Philippines today. The international gaming conference that will last till Wednesday will be attended by nearly 1 thousand 6 hundred participants from across Asia and beyond including the Philippines, India, Australia, Malaysia, Germany, the UK, Russia, Japan, Singapore, and others. The 7th edition of the Gaming Summit focuses on the new opportunities presented by the industry's ever-changing regulatory framework of the ASEAN region within the global outlook. Regulators, policy makers, operators, and other industry stakeholders from across the world, will convene and share their insights into the implementation of new forms of gaming entertainment offers - remotely and in property - as new consumer patterns emerge throughout the region's diverse markets.

CHIRAG/NET/0536

SHUKLA MP-I 17.03.2025

**NEW ZEALAND PM VISIT**

Prime Minister Narendra Modi will hold talks with his New Zealand counterpart Christopher Luxon in New Delhi today, covering various aspects of India-New Zealand relations. Mr Luxon will also call on President Droupadi Murmu at the Rashtrapati Bhawan. Prime Minister Luxon will also visit Mumbai where he will have interactions with business leaders. Mr Luxon's visit aims to strengthen the bilateral relationship between both the countries, reaffirming their commitment to deepen ties across all sectors and foster people-to-people connections. New Zealand Prime Minister arrived in New Delhi yesterday on a five day visit to India. He is accompanied by a high-level delegation, including Ministers, senior officials, businesses, media and members of the Indian diaspora community.

CB/Suparna/0445

SHUKLA MP-II 17.03.2025

**REV. KABADDI WORLD CUP**

The Kabaddi World Cup 2025 is set to begin in England this evening. The Indian Men's team will start their campaign against Italy at Wolverhampton. The

match will begin at 5:30 PM IST. The competition will span seven days with over 60 matches, taking place in Birmingham, Coventry, Walsall, and Wolverhampton - in the West Midlands region of the United Kingdom. The men’s competition will start with 10 teams split into two equal groups - A and B. India will compete in Group B along with Italy, Scotland, Wales and China. On the other hand, women's competition will be among six-teams with two groups - D and E. India will compete in Group D along with Wales and Poland. This is the second edition of the Kabaddi World Cup being hosted by World Kabaddi. At the inaugural edition hosted by Malaysia in 2019, India won both the men’s and women’s crowns. Also, this is first time the Kabaddi World Cup has been hosted outside of Asia. Moreover, this Kabaddi World Cup is different from the one hosted by the International Kabaddi Federation (IKF), whose all editions have been hosted in India.

CHIRAG/NET/0441

SHUKLA MP-I 17.03.2025

**DOVAL-GABBARD**

National Security Advisor Ajit Doval held a meeting with Tulsi Gabbard, America's Director of National Intelligence in New Delhi yesterday. According to sources, the two leaders had a detailed discussion on several facets of Indo-US relations. Tulsi Gabbard is visiting India as a part of her multi-nation visit. The Asia leg of Gabbard's trip will culminate in an address tomorrow at the Raisina Dialogue, to which she was invited by Prime Minister Narendra Modi.

CB/ANI/0433

SHUKLA MP-I 17.03.2025

**NIRMALA-PMIS**

Finance Minister Nirmala Sitharaman is scheduled to launch a dedicated app for the Prime Minister's Internship Scheme (PMIS) today. The launch, aims to enhance participation by facilitating easier registration for the second round of the scheme, which accepts applications until March 31. The app seeks to address the challenge of limited computer access by leveraging the widespread use of mobile phones, which offer a user-friendly alternative for many applicants. In tandem with the app launch, a facilitation centre dedicated to PMIS will be established in Kolkata. This centre is a collaborative effort between the

Ministry of Corporate Affairs (MCA) and the Confederation of Indian Industry (CII). The CII, which operates 47 model career centres, will integrate PMIS cells to mobilise candidates and provide necessary guidance.

CB/NET/0400

SHUKLA MP-I 17.03.2025

**SC-RG KAR CASE**

The Supreme Court is slated to hear today the matter where it has taken suo moto cognisance of the rape and murder of a junior doctor at West Bengal government-run R.G. Kar Medical College and Hospital in Kolkata. A Bench of Chief Justice of India (CJI) Sanjiv Khanna and Justice Sanjay Kumar will resume hearing the suo moto case today. In the previous hearing, the CJI Khanna-led Bench directed hospitals and medical colleges across the country to not penalise doctors and medical professionals, who participated in protests against the ghastly rape and murder case, but had returned to their duty pursuant to the top court's appeal. In August last year, during the hearing on the suo moto case titled 'Alleged rape and murder incident of a trainee doctor in R.G. Kar Medical College and Hospital, Kolkata, and related issues', the apex court had urged the protesting medical fraternity to resume work at the earliest and assured them that no adverse action would be taken against them for participating in protests. Meanwhile, the Central Bureau of Investigation (CBI) is expected to file its supplementary charge sheet at a special court in Kolkata this month, detailing the different aspects of the evidence tampering angle.

CB/IANS/0351

SHUKLA MP-II 17.03.2025

**TRUMP-TRAVEL RESTRICTIONS**

The Donald Trump administration is considering imposing a new travel ban that could affect citizens from as many as 43 countries, including Pakistan, Afghanistan, and Russia. A draft list of recommendations by security officials proposes categorising countries into three groups -- Red, Orange, and Yellow -- to restrict travel. Being placed on the Red List would mean a complete ban on entering the United States. Pakistan and Russia are included in the "Orange List," which consists of 10 countries facing restricted travel rather than an outright ban. Other countries in the "Orange List" include Myanmar, Belarus, Haiti, Laos,

Eritrea, Sierra Leone, South Sudan, and Turkmenistan. The draft also places 10 countries, including Afghanistan and Bhutan, on the Red List, meaning their citizens could face a full visa suspension. The other countries on the Red List are Cuba, Iran, Libya, North Korea, Somalia, Sudan, Syria, Venezuela and Yemen. The proposal also includes a draft yellow list of 22 countries that would be given 60 days to clear up perceived deficiencies, with the threat of being moved onto one of the other lists if they did not comply. That list includes Angola, Antigua and Barbuda, Benin, Burkina Faso, Cambodia, Cameroon, Cape Verde, Chad, the Republic of Congo, the Democratic Republic of Congo, Dominica, Equatorial Guinea, Gambia, Liberia, Malawi, Mali, Mauritania, St. Kitts and Nevis, St. Lucia, Sao Tome and Principe, Vanuatu and Zimbabwe.

CB/ANI/0454

SHUKLA MP-I 17.03.2025

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall at isolated places over Arunachal Pradesh. Assam, Meghalaya, Nagaland, Manipur and Mizoram can experience thunderstorms and gusty winds today. According to IMD, a gradual rise in maximum temperatures by 2 to 4 degrees Celsius is expected over Northwest India during the next 3 to 4 days. The maximum temperature is likely to hover around 32 degrees Celsius with the minimum temperature at around 17 degrees Celsius. IMD Predicted, hot and humid weather conditions at isolated places over Coastal Gujarat, Coastal Andhra Pradesh and Yaman, North Interior Karnataka and Gangetic West Bengal.

AKSHIT/0648